ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -150 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 3 సెప్టెంబర్ 2025

# లాజిస్టిక్స్ గేట్ వేగా
# తూర్పు తీరం

**ఇది రాష్ట్ర భవిష్యత్తును మార్చే మాస్టర్ ప్లాన్: సీఎం చంద్రబాబు**

**ప్రతి ఓడరేవుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన**

**జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానించేలా సమీకృత వ్యవస్థ**

**పొరుగు రాష్ట్రాల కార్గో రవాణాను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి**

**త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్, లాజిస్టిక్స్ యూనివర్సిటీ ఏర్పాటు**

**పోర్టుల వద్ద పారిశ్రామిక క్లస్టర్లు, టౌన్ షిప్ ల నిర్మాణానికి ప్రణాళికలు**



అమరావతి, **సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** ఆంధ్రప్రదేశ్ ను తూర్పు తీరానికి ప్రధాన మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఓడరేవును జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మార్చేందుకు వీలుగా జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానిస్తూ ఒక సమగ్రమైన కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఈ కీలక ప్రణాళికతో ఏపీని దేశంలోనే అగ్రగామి లాజిస్టిక్స్ హబ్ గా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. మిగతాది 2లో...



## కోట్లాది తల్లులకు జరిగిన అవమానం

**రాజకుటుంబంలో పుట్టిన రాహుల్ కు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు పోరాటం అర్థం కావు: ప్రధాని మోదీ**

**తన తల్లి హీరాబెన్‌పై అనుచిత వ్యాఖ్యలు, తీవ్రంగా స్పందించిన మోదీ**

దివంగతురాలైన తన తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి బీహార్ లో కొందరు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావోద్వేగంతో స్పందించారు. అది కేవలం తన తల్లికి జరిగిన అవమానం కాదని, దేశంలోని కోట్లాది మంది తల్లులు, సోదరీమణులను కించపరచడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిర్వహించిన ఓ ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు బీజేపీ ఆరోపించింది.మిగతాది 2లో..



# ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

**బిఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం**

**హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్**

**అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన**

హైదరాబాద్ **సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. మిగతాది 2లో...

## అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

**నగరం ఆకర్షణీయంగా కనిపించేలా నిర్మాణాలు**

**52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో చంద్రబాబు**




## సుగాలి ప్రీతి కేసు దర్యాప్తు సీబీఐకి



**కీలక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం!**

**ఈ కేసుపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి**

**ఎల్లుండి కేబినెట్ సమావేశంలో చర్చకు రానున్న అంశం**

ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన సుగాలి ప్రీతి కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. దీనికి సంబంధించి త్వరలోనే సీబీఐకి అధికారికంగా లేఖ రాయనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన సీఐడీ ఉన్నతాధికారులతో సమావేశమై కేసు పురోగతిపై ఆరా తీశారుమిగతాది 2లో...

## ‘ఓరి నీ పాసుగాల’ జగన్ పై లోకేశ్ సెటైర్లు

**పులివెందుల పర్యటనలో ఉన్న జగన్**

**జగన్ ను కలిసేందుకు పాస్ లు జారీ చేశారనే వార్త వైరల్**

**కార్యకర్తలను కలిసేందుకు పాసులు ఏందయ్యా : లోకేశ్ సెటైర్**

అమరావతి, **సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** ఓరి నీ పాసుగాల! .. అంటూ వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు. మిగతాది 2లో...



## కేంద్రం ఎన్‌ఈపీకి తెలంగాణ చెక్.. సొంత విద్యా విధానానికి శ్రీకారం

**కేంద్రం ఎన్‌ఈపీకి బదులు తెలంగాణ సొంత విద్యా విధానం**

**నూతన పాలసీ రూపకల్పనకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు**

**కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారు కేశవరావు నియామకం**

**అక్టోబరు 30లోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ఆదేశం**

**‘తెలంగాణ రైజింగ్-2027’ లక్ష్యంగా విద్యా సంస్కరణలు**

**2026-27 నుంచి కొత్త విధానం అమలుకు ప్రణాళిక**




## వైఎస్ఆర్ కు జగన్ నివాళి

**ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన వైఎస్ జగన్**

**మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి**

**ఏపీ వ్యాప్తంగా వైఎస్ఆర్ కు నివాళులర్పిస్తున్న నేతలు, అభిమానులు**

ఇడుపులపాయ, **సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, అభిమానులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద పాల్గొని నివాళులర్పించారు.



## కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టు ఊరట



**కాళేశ్వరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు**

- **కేసీఆర్, హరీశ్ పిటిషన్లపై విచారణ అక్టోబర్ 7కి వాయిదా**
- **అప్పటి వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశం**

హైదరాబాద్ **సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. మిగతాది 2లో...

## దేశంలోనే తొలిసారిగా... సీకే దిన్నె పాఠశాలలో స్మార్ట్ కిచెన్

**ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్**

**రూ.2 కోట్ల వ్యయంతో 136 పాఠశాలలకు నాణ్యమైన భోజనం**

**పనితీరును బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి**

**విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న లోకేశ్**



కడప **సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సరికొత్త శకం మొదలైంది. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని సీకే దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పూర్తి సౌరశక్తితో పనిచేసే ‘సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్’ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారుమిగతాది 2లో...

## వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం

**ఉచిత విద్యుత్ అంటే వైఎస్**

**ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే**

**ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి**

**వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా**

**వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేంవత్**

**సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత**

హైదరాబాద్, **సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని మిగతాది 2లో...



## 'ఓరి నీ పాసుగాల' జగన్ పై లోకేశ్ సెటైర్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన నివాళి అర్పించారు. మరోవైపు, పులివెందులలో జగన్ ను కలవడానికి వైసీపీ వీఐపీ పాస్ లు అందజేసింది అనే వార్త వైరల్ అయింది. దీనిపై నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఓరి నీ పాసుగాల! సినిమా ఫంక్షన్లకు వీఐపీ పాసులు విన్నాం గానీ.. సొంత నియోజకవర్గంలో సొంత పార్టీ కార్యకర్తలను కలవడానికి పాసులు ఏందయ్యా? ఎప్పుడూ వినలే.. చూడలే" అంటూ పోస్ట్ చేశారు.

## కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల కేసును దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికకు ఎలాంటి సంబంధం ఉండదని కూడా ఏజీ స్పష్టం చేశారు.

ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరపాల్సి ఉందని అభిప్రాయపడింది. వెకేషన్ అనంతరం దీనిపై విచారణ చేపడతామని పేర్కొంటూ, తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు పిటిషనర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో కేసీఆర్, హరీశ్ రావులకు తాత్కాలికంగా ఊరట లభించినట్లయింది.

## వైఎస్ఆర్ కు జగన్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ దంపతులు, కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ అర్ధాంగి విజయమ్మ, వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రులు నారాయణస్వామి, అంజాద్ బాషా, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాథ్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, కోరుముట్ల శ్రీనివాసులు తదితరులు ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు.

## కోట్లాది తల్లులకు జరిగిన అవమానం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం నాడు బీహార్‌కు చెందిన సుమారు 20 లక్షల మంది మహిళలతో వర్చువల్ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు పాల్గొన్న సభలో నా తల్లిని దూషించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి. బీహార్ ప్రజలు కూడా ఈ వ్యాఖ్యలతో బాధపడ్డారని నాకు తెలుసు" అని అన్నారు.తన తల్లి పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ, "మా బట్టల కోసం ప్రతి పైసా కూడబెట్టింది. అనారోగ్యంతో ఉన్నా పనిచేసి కుటుంబాన్ని పోషించింది. దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. తల్లి స్థానం దేవుడి కంటే గొప్పది" అని మోదీ ఉద్వేగానికి లోనయ్యారు. రాజకుటుంబాల్లో పుట్టిన రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్‌లకు ఒక పేద తల్లి పడిన బాధ, ఆమె కొడుకు చేసే పోరాటం అర్థం కావని విమర్శించారు. అధికారం కోసం స్వార్థంతో పనిచేస్తున్నారని, ప్రజలు తనను ఆశీర్వదించి ప్రధానిని చేస్తే కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

మోదీ తల్లిపై వ్యాఖ్యల పట్ల బీజేపీ నేతలు పాట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### కేంద్రం ఎన్ఈపీకి తెలంగాణ చెక్..

# సొంత విద్యా విధానానికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ అంశంపై తటస్థ వైఖరితో ఉన్న రాష్ట్ర సర్కార్, తాజాగా సొంత పాలసీ రూపకల్పన కోసం ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి నియమితులయ్యారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సభ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. అవసరమైతే మరో సభ్యుడిని నియమించుకునే అధికారాన్ని ఛైర్మన్‌కు కల్పించారు. ఈ కమిటీ అక్టోబరు 30వ తేదీలోగా తమ నివేదికను ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది.

'తెలంగాణ రైజింగ్-2027' లక్ష్యానికి అనుగుణంగా కొత్త విద్యా విధానం ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. డిజిటల్ బోధన, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, పరిశోధనలు, అంతర్జాతీయ అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పారిశ్రామిక రంగానికి, విద్యాసంస్థలకు మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు తగిన సూచనలు చేయాలని కోరింది. పాఠశాల విద్య నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకు అన్ని స్థాయిల్లో అవసరమైన సంస్కరణలను ఈ కమిటీ సిఫారసు చేయనుంది.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యావ్యవస్థను కాషాయీకరణ చేసేందుకే ఎన్ఈపీ-2020ని ఏకపక్షంగా తీసుకొచ్చిందని పలు రాష్ట్రాలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించి సొంత విధానాలను రూపొందించుకుంటున్నాయి. ఇప్పటివరకు తటస్థంగా ఉన్న తెలంగాణ సైతం ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ఎన్ఈపీలోని వివాదాస్పద అంశాలను పక్కనపెట్టి, రాష్ట్ర అవసరాలకు తగినట్లుగా కొన్ని ముఖ్యమైన అంశాలను స్వీకరించి ఈ కొత్త విధానాన్ని రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ఈ నూతన విద్యా విధానాన్ని 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## దేశంలోనే తొలిసారిగా... సీకే దిన్నె పాఠశాలలో స్మార్ట్ కిచెన్

(మొదటి పేజీ తరువాయి)

రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక వంటశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ఈ సందర్భంగా సీకే దిన్నెతో పాటు కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, కడపలో ఒకటి... మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన 13 వాహనాల ద్వారా ఆహారాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ వాహనాలను, వంట కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్వో ప్లాంట్‌ను కూడా మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, ఆర్వో నీటిని మాత్రమే ఉపయోగిస్తూ ఇక్కడ వంట చేస్తారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి, శుచితో కూడిన భోజనాన్ని నిర్దేశిత సమయానికి అందిస్తామని సిబ్బంది మంత్రికి వివరించారు.

**రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం: మంత్రి లోకేశ్**

ఈ కార్యక్రమం పనితీరును సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసే ఆలోచన ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "సీకే దిన్నె స్మార్ట్ కిచెన్ ఒక పైలట్ ప్రాజెక్ట్. దీని పనితీరును నిశితంగా పరిశీలిస్తాం. తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన మార్పులు చేసి మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేసి, 1,24,689 మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. అనంతరం స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, వంటకు ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యతను, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

**విద్యార్థులతో ముఖాముఖి... ఈసారి నాకూ పరీక్షే!**

అనంతరం మంత్రి లోకేశ్ పదో తరగతి క్లాస్ రూంను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాది కాలంగా విద్యావ్యవస్థలో తెచ్చిన సంస్కరణలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ విధానంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వల్ల పుస్తకాల మోత బరువు తగ్గిందని విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో భోజనం పెట్టడం వల్ల అన్నం చాలా రుచిగా ఉంటోందని క్లాస్ లీడర్ జాస్మిన్ చెప్పింది. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, కొత్త బెంచీలు కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని విద్యార్థులు కోరగా, త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కొత్తగా ఇచ్చిన యూనిఫాంలు, బ్యాగుల నాణ్యత బాగుందని, అయితే బ్యాగుల సైజు కొంచెం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తాను గీసిన లోకేశ్ ముఖచిత్రాన్ని ఆయనకు బహూకరించింది.

విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తవుతుంది. మీరంతా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి. ఈసారి పరీక్ష మీకు మాత్రమే కాదు, నాకు కూడా. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు. తరగతి గదులను పరిశీలిస్తున్న సమయంలో గంగిరెడ్డి గణేశ్ రెడ్డి అనే విద్యార్థి నోట్‌బుక్‌లోని చేతిరాతను చూసి ముగ్ధుడైన లోకేశ్, ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణితో సమావేశమైన మంత్రి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సూచనలు కోరారు. ఉపాధ్యాయులపై పీటీఎం మినహా మరే ఇతర అదనపు భారాన్ని మోపడం లేదని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకుని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అక్కడికక్కడే పాఠశాలలో ఆర్వో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యేలు చైతన్య రెడ్డి, మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లాజిస్టిక్స్ గేట్ వేగా తూర్పు తీరం

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం నాడు విశాఖపట్నంలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్'కు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు ఉన్న సహజ అనుకూలతలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. "మన రాష్ట్రానికి కేవలం మన అవసరాల కోసమే కాకుండా, ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, కర్ణాటక వంటి భూపరివేష్టిత రాష్ట్రాల కార్గో రవాణాకు కూడా కీలక కేంద్రంగా మారే అపారమైన అవకాశం ఉంది. వారి సరుకును ఏపీ పోర్టుల ద్వారానే ప్రపంచానికి చేరవేసేలా ఒక పటిష్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నాం" అని వివరించారు.

రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేందుకు సమీకృత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. "ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మించబోయే ఓడరేవులను కలుపుతూ జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఎయిర్ కార్గో సదుపాయాలు, అంతర్గత జలమార్గాలను అనుసంధానిస్తాం. దీనికోసం ప్రతి పోర్టుకు ఒక ప్రత్యేక కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ ఉంటుంది. గోదావరి, కృష్ణా నదుల ద్వారా సుమారు 1,500 కిలోమీటర్ల మేర అంతర్గత జల రవాణాకు అవకాశాలున్నాయి. వీటితో పాటు, ఒకప్పుడు వాణిజ్యానికి జీవనాడిగా ఉన్న బకింగ్ హామ్ కెనాల్ ను పునరుద్ధరించి కాకినాడ-చెన్నై మధ్య జల రవాణాను తిరిగి ప్రారంభిస్తాం. ఈ చర్యలతో రవాణా వ్యయం గణనీయంగా తగ్గుతుంది" అని చంద్రబాబు అన్నారు.

ఈ సదస్సుకు ముందు ముఖ్యమంత్రి, దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన, టెర్మినళ్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్ వంటి అంశాలపై వారితో విస్తృతంగా చర్చించారు. భారీ నౌకలు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పు తీరంలో ఏపీలో మాత్రమే ఉన్నాయని, ఇది మనకు సానుకూల అంశం అని పేర్కొన్నారు.

### అమరావతిలో కీలక నిర్మాణాలు త్వరగా పూర్తి

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు-, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ-, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ- కూడా అమరావతిలో ఏర్పాటు- కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు- చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు- అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు- రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు- అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. పేర్కొన్నారు.

# వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.



రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.

# ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

## సుగాలి ప్రీతి కేసు దర్యాప్తు సీబీఐకి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పవన్ కల్యాణ్ ఈ కేసుకు సంబంధించి గళం విప్పుతున్న విషయం తెలిసిందే. అప్పట్లో ఆయన కర్నూలు వెళ్లి సుగాలి ప్రీతి కుటుంబాన్ని పరామర్శించి, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఆనాడు పవన్ కల్యాణ్ ఒత్తిడితో గత వైసీపీ ప్రభుత్వం కేసు విచారణలో కొంత కదలిక తీసుకువచ్చినప్పటికీ, అప్పటికే కీలకమైన సాక్ష్యాధారాలు లేకుండా పోయాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో, కేసును నిష్పక్షపాతంగా విచారించాలంటే సీబీఐ జోక్యం అవసరమని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఎల్లుండి జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి, అధికారికంగా ఆమోదముద్ర వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ ఆమోదం తర్వాత, కేసును సీబీఐకి బదిలీ చేసే ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించనుంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

బుధవారం 3 సెప్టెంబర్ 2025

# రైతు ఇంటి నుంచి ప్రపంచ రికార్డు








- "కృషి, క్రమశిక్షణ, ప్రతిభ కలిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని రుజువు చేసిన వ్యక్తి"
- "ఒకరికి మార్గదర్శి... అందరికీ ఆదర్శం
- "విద్యా సేవ, పరిశ్రమల్లో ప్రతిభ, సామాజిక బాధ్యత %-% మూడు రంగాల్లో అగ్రగామి"
- "తన విజయాలతోనే కాదు, ఇతరులను విజయవంతం చేసే ప్రేరణతో నిలిచిన మహనీయుడు"
- "గ్రామం నుంచి గ్లోబల్ స్టేజ్ - ప్రేరణ కాంతి వెలిగించిన శిఖరం"
- "ప్రతిభను కష్టపడి మెరిపించిన వజ్రం డాక్టర్ నాగస్వామి నాయక్"






**కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా బీ క్యాంప్ ప్రభుత్వ వృత్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ (%ఖీూజ%) డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ు రైతు ఇంటి నుంచి మొదలైన ప్రయాణం, పరిశ్రమల్లో ప్రతిభ, విద్యారంగంలో అగ్రగామిత్వం, ప్రపంచ రికార్డు%ూ% ఇప్పుడు వరుసగా రెండు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు. ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచాయి తన విజయానికి తన తల్లిదండ్రులు స్ఫూర్తిదాయకమని తల్లిదండ్రుల ప్రోత్సాహం లేకుంటే ఇంతటి స్థాయిలో ఉండేవాడిని కాదని తెలిపారు.

## పరిశ్రమల నుంచి విద్యారంగం వరకు

సుధాకర్ పాలిమర్స్, వార్యే్బ ఆటోమేట్ లిమిటెడ్, SGS, LSI, IVRCL వంటి జాతీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ప్రొడక్షన్, క్వాలిటీ మేనేజ్‌మెంట్ విభాగాల్లో కీలక పదవులు నిర్వహించారు. దక్షిణాఫ్రికాకు వైన్ బాటిల్స్ తయారీ కోసం ప్లాస్టిక్ మెటీరియల్స్ టెస్టింగ్, కొత్త కెమికల్ ఫార్ములా ఆవిష్కరణ వంటి వినూత్న ప్రయోగాలు చేశారు. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాలంలో పలు సాగు ప్రాజెక్టుల్లో క్వాలిటీ మేనేజర్‌గా సేవలందించారు.

## రైతు కుటుంబం నుంచి విద్యా శిఖరం వరకు

నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన డాక్టర్. ఎస్ నాగస్వామి నాయక్ గారు, చిన్నప్పటి నుంచే కష్టపడి చదువుకుని గ్రామం పేరు ప్రఖ్యాతులు పొందే లక్ష్యంతో ముందుకు సాగారు. తండ్రి సుగాలి నాగన్న వెలుగోడు లో ఎస్.ఎన్.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజీలో ల్యాబ్ అటెండర్, తల్లి సుగాలి నాగమ్మ గారు రైతురాలు జీవనం కొనసాగిస్తున్నారు. డాక్టర్ ఎస్ నాగ స్వామి నాయక్ వెలుగోడులో పదవ తరగతి అనంతరం వొకేషనల్ డిప్లొమా, ఆపై మదనపల్లి జీ.ఎం.ఆర్ పాలిటెక్నిక్‌లో మెకానికల్ ఇంజనీరింగ్, తిరుపతిలో బి.టెక్, హైదరాబాద్‌లోని (సిపేట్) నుంచి ఎం.టెక్ (ప్లాస్టిక్ టెక్నాలజీ), కుప్పం ద్రావిడ యూనివర్సిటీ నుంచి ఎంఏ (ఇంగ్లీష్) పూర్తి చేశారు. 2009లో కోవెలకుంట్ల లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందారు. 2016లో జేఎస్ఐఎన్ (%జీూ×చీ%) ఇంగ్లీష్ విభాగంలో చేరి, 2021లో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ శ్రీశైలంలో పనిచేశారు. 2021 నుంచి 2025 వరకు కర్నూలు వోకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా విశేష సేవలు అందిస్తున్నారు.

## వరుసగా అంతర్జాతీయ పురస్కారాలు

విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాల పెంపు, ఉపాధి అవకాశాల కల్పనలో చేసిన విశేష కృషికి గాను ఈజిప్టు దేశంలోని అల్-హఫీజ్ అకాడమీ ఫర్ కల్చర్, పీస్, లిటరేచర్ అండ్ ఆర్ట్స్ సంస్థ నుంచి "మౌలానా అబుల్ కలాం ఆజాద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ ఇంటర్నేషనల్ అవార్డు"ను బుధవారం అందుకున్నారు. 600 మందికి పైగా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నుంచి ప్రశంసాపత్రం, 82.02% ఉత్తీర్ణత సాధన ఈ అవార్డుకు కారణమయ్యాయి.

అదే విధంగా, మైక్స్ ఇంటర్నేషనల్ మరియు నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్తంగా ప్రదానం చేసిన "ఇంటర్నేషనల్ మదర్ థెరిసా సేవ పురస్కార్"ను ఇటీవల ఇ-మెయిల్ ద్వారా అందుకున్నారు. మార్చి 2025లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో కళాశాల 82.02% ఉత్తీర్ణత, 2025-26 విద్యాసంవత్సరంలో ప్రథమ సంవత్సరానికి 328 మంది విద్యార్థుల చేర్పు ఈ అవార్డుకు ప్రాధాన్య కారణాలుగా నిలిచాయి.

## జాతీయ, అంతర్జాతీయ గౌరవాలు

ఇప్పటివరకు 38కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న ఆయనలో ముఖ్యమైనవిు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, %ూౌజీ% అబ్దుల్ కలాం అవార్డు, గోల్డెన్ నంది అవార్డు, చత్రపతి శివాజీ మహారాజ్ ఉత్తమ సేవా పురస్కార్, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జాతీయ అవార్డు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉత్తమ ఇంజనీర్ అవార్డు, స్వామి వివేకానంద అంతర్జాతీయ అవార్డు, రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డు ఫర్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్, యునైటెడ్ నేషన్స్ అకడమిక్ ఇంపాక్ట్ అవార్డు, నితి ఆయోగ్ "భారతీయ స్ఫూర్తి సేవా రత్న" ఉన్నాయి.ఏపీ హెచ్ఆర్డిఐ లో గ్రూప్-2 అభ్యర్థులకు శిక్షణ, 8 రాష్ట్రాల ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లాస్టిక్ టెక్నాలజీ బోధన చేశారు. అంతర్జాతీయ జటర్ పత్రికలో వ్యాసం ప్రచురించి 20 దేశాలకు ఆలోచనలు చేరవేశారు.2024 ఆగస్టులో విద్యా సేవలకు గాను గెలాంట్రీ అవార్డు అందుకున్నారు. ప్లాస్టిక్ పైపుల కోసం కొత్త రసాయన ఫార్ములా రూపొందించారు.

## విద్యారంగంలో శ్రేష్ఠ ఫలితాలు

ప్రస్తుతం బీ క్యాంప్ ప్రభుత్వ వృత్తి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ, 2024-25లో 82% ఫలితాలు సాధించి "షైనింగ్ స్టార్ అవార్డు" అందుకున్నారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఆయన కృషి విశేషం.రైతు ఇంటి నుంచి చదువుతో, పరిశ్రమల్లో ప్రతిభతో, విద్యారంగంలో నాయకత్వంతో ప్రపంచ రికార్డు దాకా ఎదిగిన డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ జీవితం.. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే విజయ శిఖరాలు అందుబాటులోనే ఉంటాయని చాటి చెప్పారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే నివాళులు

**ఓర్వకల్లు ప్రతినిధి,, సెప్టెంబర్ 2, ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 30వ వార్డు షరీన్ నగర్‌లో మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు వంద శాతం అందజేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే అన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ల ముందర ఓట్ల కోసంకబ్జా చేసినాను అని ఆరోపించారు మీ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిపోయిన నాపై కబ్జా చేసినానని నిరూపించలేకపోయారు ఎందుకంటే అది కేవలం ఓట్ల కోసమేనని ప్రజలకు అర్థమైంది కబ్జా ఎక్కడ చేశాను మీరు ఇంతవరకు నిరూపించ లేకపోయారు కేవలం ఓట్ల కోసమే నాపై ఆరోపణలు చేశారని ప్రజలకు కూడా అర్థం అయిపోయింది, ఎందుకంటే మీ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిపోయిన మీరు నాపై చేసిన ఆరోపణలు రుజువు కాలేదు కాబట్టి కేవలం ఓట్ల కోసమేనని తెలిసిపోయింది,మా పార్టీ నాయకులు నా అభిమానులు నా వెంట ఎప్పుడూ ఉంటారనితెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించండి

### అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకొండి

### బషీరాబాద్ సిఏచ్ సీ ని తనిఖీ చేసిన డీఏంఎచ్ఓ లలిత దేవి

**బషీరాబాద్, సెప్టెంబర్ 03 ( ప్రజా రిపబ్లిక్ )**

డీఎంఎచ్ఓ లలిత దేవి మంగళవారం బషీరాబాద్ సీఎచ్ సీ ని ఆలస్మికం గా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వైద్యులను సూచించారు. పాము,కుక్క కాటులకు సంబదించిన టీకాలను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయ గణపతి సేవలో. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)**

గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి .గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శేషనాగా గణపతిని జిల్లా ఎస్పీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ మాట్లాడుతూ...మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం పర్యావరణ పరిరక్షణలో ఒక మంచి సంకేతమన్నారు. పాత్రికేయ మిత్రులు ఐక్యమత్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ప్రశంసనీయమైన విషయన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక స్పృహను కలిపిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు.



సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమని, మట్టి వినాయకుల ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుస్తాయన్నారు.

అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని ఎస్పీ



ఆకాంక్షించారు.అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు జిల్లా ఎస్పీ ని సత్కరించారు .

ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు... మలపల మంజునాథ్ యాదవ్ , రామకృష్ణ , వెంకట సుబ్బయ్య, సాయికుమార్ నాయుడు, కాపు హరినాథ్ రెడ్డి,శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, విజయ్ హరి కృష్ణ, మల్లికార్జున, గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు, పరమేష్, విద్యాసాగర్, రామకృష్ణ ప్రసాద్ యాదవ్ పరమేష్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలి

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)**

కర్నూలులో 730 గణేష్ విగ్రహాల నిమజ్జనం సంధర్భంగా (గురువారం) సెప్టెంబర్ 4 న జిల్లా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డిఎస్పీలు, 72 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 146 మంది ఎస్సైలు, 412 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 718 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హోంగార్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరింపజేశామన్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహ నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు.

విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహానాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహానాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు.

బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు.



నిమజ్జనం సంధర్భంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్ళింపు.

వాహనచోదకులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహాకరించాలి. గణేష్ నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

అత్యవసర ( 108, ఫైర్ , అంబులెన్సులు, పోలీసు వాహానాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహానాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు. కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహానాలకు అనుమతి ఉండదు. వాహానాల రాక, పోకల నిషేధం ఉంటుంది.

కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహానాలను బళ్ళారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , మద్దూర్ నగర్ సర్కిల్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహానాల రాక, పోకలు ఉంటాయి.

ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహానాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ , బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంటాయి.

హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహానాలు తుంగభద్ర బ్రిడ్జి , సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంటాయి.

అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహానాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటాయి.

నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహానాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్ %‌ఊ% కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి.

జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహాకారాలు అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజా రిపబ్లిక్ ఎఫెక్ట్

## నాపరాతి అక్రమ తవ్వకాలని ఆపేసిన తహసీల్దార్

**పిర్యాదు దారుడు ప్రాంతం లోనే నిలుపుదల -మిగిలిన వారికీ లీజులు ఉన్నాయా!**



గని కార్మికుల తో మాట్లాడుతున్న తహసీల్దార్



29 Aug 2025 - Page 6

### అక్రమ నాపరాతి తవ్వకాలు ఆపండి

**3వ సారి తహసిల్దార్ కు పిర్యాదు**

**తవ్వకాలు ఆపకుంటే లోకాయుక్త లో పిర్యాదు చేస్తాం**

ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు

పిర్యాదు అందుకున్న ఎమ్మార్వో

**బషీరాబాద్, ఆగష్టు 28( ప్రజా రిపబ్లిక్)** ప్రభుత్వ ఆధీనంలోని వందల ఎకరాల గని భూములను నాశనం చేస్తున్న బషీరాబాద్ మండల అధికారులు స్పందించడం లేదని పిర్యాదు దారుడు రత్నప్ప ఆవేదన వ్యక్తం చేశారు. బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 297 లో పట్టా భూములు,ప్రభుత్వ భూములలో అక్రమ నాపరాతి తవ్వకాలను నిలిపివేసి, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జీవంగ్గి రత్నప్ప తహసీల్దార్ షాహిదా బేగం కు గురువారం మరోసారి ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాపరాతి తవ్వకాలు నిలిపివేయలేనిచో సంబంధిత అధికారులు,అక్రమార్కులపై గ్రామ వాసుల తొ కలిసి హైద్రాబాద్ లోనీ లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



**బషీరాబాద్ సెప్టెంబర్ 02 ( ప్రజా రిపబ్లిక్ )**
ప్రజా రిపబ్లిక్ పత్రికలో ఆగష్టు 29 న అక్రమ నాపరాతి తవ్వకాలను ఆపండి అనే కథనం కి స్పందించిన బషీరాబాద్ తహసీల్దార్ షాహీదా బేగం మంగళవారం అక్రమ తవ్వకాల ప్రాంతం లో సందర్శించి పిర్యాదు దారుడు రత్నప్ప కు సంబదించిన సర్వే నంబర్ 297 లో గల ప్రాతం లో నడుస్తున్న 5 గనులను ఆపివేశారు. ఆ ప్రాంతం లో తవ్వకాలు ఇంకా కొనసాగవద్దు అని హెచ్చరికలు చేశారు దాంతో గని కార్మికులు అక్కడి నుండి నాపరాతి యంత్రాలను తొలగించి ఇంటికి తీసుకువెళ్లారు. 297 సర్వే నంబర్ లోనే గనులను నిలపడం మిగిలిన చోట్ల ప్రభుత్వానికి చెందిన 58 ఎకరాల భూమలో అనేక చోట్ల ఇంకా అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయి వారి ని పట్టించుకోక కుండా కేవలం పిర్యాదు దారుడు సూచించిన తవ్వకాలు నిలుపుదలతో కార్మికులకు, ప్రజలకు సందేహాలు వస్తున్నాయి. మిగితా వారు కూడా ప్రభుత్వ స్థలం లోనే తవ్వకాలు జరుపుతాన్నారు. ఎవరిరూ కూడా లీజు లు లేకుండా అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు అని తహసీల్దార్ వాటి ని పట్టించుక పోవడం ఏంటి అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి 58 ఎకరాల్లో కొనసాగుతున్న అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆదాయని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు...

ప్రజా రిపబ్లిక్ ఎఫెక్ట్





యంత్రాలను తీసుకెళ్తున గని కార్మికులు

## ప్రజావాణిలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి ఫిర్యాదు.

**మల్లాపూర్ సెప్టెంబరు 3. (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు పథకం లబ్దిదారుడు ఓదెల సరోజన గజానంద్ జిల్లా కలెక్టరేటులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యపై ఫిర్యాదు చేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదనైన నన్ను గుర్తించి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసినప్పటికి సంబంధిత కార్యదర్శి ఫోటో క్యాప్చర్ చేయడం లేదని అందువల్లనే నేను ఇల్లు కట్టుకోలేక పోతున్నానని ఆవేధన వ్యక్తం చేసారు. నా స్వంత స్థలంలో నేను ఇల్లు కట్టుకుంటే
నీ స్థలం పై ఫిర్యాదు ఉందని కార్యదర్శి అంటున్నారు కానీ ఎవరు ఫిర్యాదు చేసారో , ఎందుకు ఫిర్యాదు చేసారో తెలపడం లేదని ఫిర్యాదు పత్రం కూడా చూపకుండా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయాడు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.



## సిరికొండ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ఆర్ వర్ధంతి.





**సిరికొండ 02 సెప్టెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో దివంగత నేత వైయస్సార్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్.ఇమామ్ మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 9న ప్రజాప్రస్థానం పాదయాత్ర ప్రారంభించారు. 1,475 కిలోమీటర్లు నడిచి, పాదయాత్రతో కాంగ్రెస్ కు జీవం పోసి 2004లో ఉమ్మడి రాష్ట్రంలో అటు కేంద్రంలోనూ అధికారంలోకి తెచ్చారు. 2004 మే 14న సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన వేదికపై నుంచే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ఫైలుపై తొలి సంతకం చేసి రూ. 1100 కోట్ల వ్యవసాయ విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన ఘనత వైయస్సార్, పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ వైద్యం, ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఫీజు రియంబర్స్మెంట్ పథకంతో లక్షలాది పేద విద్యార్థులకు మేలు జరిగించిన నిన్ను ఎన్నటికీ మరువలేము అని ప్రజల హృదయాలలో ఇంకా బ్రతికే ఉన్నారని, వైఎస్ఆర్ చూపించిన బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ చైర్మన్ ఏండి.రంజాన్, ఆత్మ డైరెక్టర్ జింక.మల్లేష్, గుడిహత్నూర్ అధ్యక్షులు కరుణాకర్,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు. నవీన్, సీనియర్ నాయకులు కంచం. లక్ష్మణ్, ఏండి రసిద్, పట్టణ అధ్యక్షులు జెల్ల. సతీష్, ప్రవీణ్, పరమేశ్వర్, లక్ష్మన్న, హైదర్,మరియుకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్ లు హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరెకటిక సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ రవీందర్, నాయకులు అన్నం అనిల్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2(రిపబ్లిక్ న్యూస్)**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వనం అఖిల తెలంగాణ రాష్ట్ర 11వ జూనియర్స్ పోటీల్లో అండర్ 18 హై జంపులో రెండవ స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది రాష్ట్ర స్థాయి పోటీలు ఆగస్టు 30 నుండి 31 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో పాలమూరు యూనివర్సిటీలో జరుగగా అందులో పాల్గొన్న అఖిల రెండవ స్థానం లో సిల్వర్ మెడల్ అందుకుంది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈరవేణి రాజకుమార్ మంగళవారం రోజున విద్యార్థిని అభినందించారు వ్యాయామ ఉపాధ్యాయులు బైకనీ కొమురయ్య మేకల సంజీవరావు ఉపాధ్యాయులు విద్యార్థిని పాల్గొన్నారు

## రాయికల్ పట్టణ గౌడ సంఘము వినాయక మండపాల వద్ద అక్షరాభ్యాసం అన్న ప్రసాదం





**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 2( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం గౌడ సంఘము వినాయకుని వద్ద అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు వేలమంది అన్నప్రసాదానికి హాజరయ్యారు రాయికల్ పట్టణ గౌడ సంగం శ్రీ అధ్యక్షుడు ఏనుగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంఘం తరఫున ప్రతి ఏడాది వినాయక మండపాము దగ్గర అన్న ప్రసాదాలు ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ్ సభ్యులు ప్రజలు మాకు సహకరించారని తెలిపారు గోసంగి వాడలో రుద్రసేనయువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద మంగళవారం మూల నక్షత్రము సందర్భంగా నిత్విక, మోక్షజ్ఞ తదితర చిన్నారి పిల్లలకుఅక్షరాభ్యాసం కార్యక్రమం జరిపారు.యువకుల ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.అర్చకులు చెరుకు మహేశ్వర శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కూచనపెల్లి సాయికిరణ్,కలమడుగు నవదీప్ సోరపాక పవన్ కళ్యాణ్ కలమడుగు తిరుపతి మల్లేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సర్కార్ కుట్రలపై మల్లాపూర్ మండలంలో బిఆర్ఎస్ నాయకుల నిరసన..

**అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి -బిఆర్ఎస్ మల్లాపూర్ నాయకుల మండిపాటు..**



**మల్లాపూర్ సెప్టెంబరు 3. ( రిపబ్లిక్ న్యూస్)**
బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి, అపర భగీరధుడు కెసిఆర్ పై అక్రమ కేసులు పెట్టి, గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలకు నిరసనగా..జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గారి, ఆదేశాల మేరకు మల్లాపూర్ మండల నాయకుల ఆధ్వర్యంలో మల్లాపూర్ బస్టాండ్ వద్ద గల భరతమాత విగ్రహం వద్ద రోడ్డు మీద నిరసన తెలిపారు..ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేయడానికి చేతకావడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై ప్రజల దృష్టిని మరల్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు చూపించి కెసిఆర్ ని బద్నాం చేయడం కోసం చేస్తున్న ప్రయత్నమని, రెండు రోజుల శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు పై చర్చ పెడితే ఆ చర్చలో మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి, మంత్రుల దగ్గర సమాధానం లేదని అన్నారు.
నిన్నటి శాసన సభ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రజల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి దొంగ నాటకాలు తేటతెల్లం అయ్యాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్, మాజీ జడ్పిటిసిలు సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీలర్ మల్లయ్య, మాజీ యంపిపి కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి, మల్లాపూర్ పి.ఎ.సి.యస్.చైర్మన్ వెంపేట నర్సారెడ్డి, మాజీ సర్పంచులు రంగు రామాగౌడ్, బిట్ల నరేష్, విఎస్ఎస్.చైర్మన్ కలసాని రాజన్న, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పెంచని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

**మోసం చేసిన సర్కార్ తో తాడోపేడో తేల్చుకుందాం**

**పెన్షన్లు పెంచే వరకూ పోరాటం ఆగదు**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలోని 50, లక్షల పెన్షనర్లను 20, నెలలుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ఆరోపించారు. అధికారం చేపట్టి 20, నెలలవుతున్నా ఇచ్చిన హామీ అమలు చేయకుండా పెన్షనర్లను మోసం చేస్తున్న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 9, న హైదరాబాదులో నిర్వహించే పెన్షనర్ల బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సోమవారం రోజున జివిస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన పెన్షనర్ల బహిరంగ నియోజక వర్గ సన్నాహక సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 20, నెలల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపు తదితర సంక్షేమ పథకాలకోసం తాను చేసిన పోరాటం, దాని నేపథ్యాలను పేపర్, ఆడియో క్లిప్పింగ్స్ లతో సభకు వివరించి తన పోరాటపటిమను వివరించారు. విపక్షాల అసమర్థత, అధికార కరపక్షం నిర్లక్ష్యంతో పేదల సమస్యలు గుర్తు రావని, హామీలను పట్టించుకోరని మండిపడ్డారు. తను ఎప్పుడూ.. అణగారిన వర్గాల పక్షంలోనే పోరాడుతానన్నారు. ఇక్కడ అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం తనకు కలుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ అందరికీ భరోసానిచ్చే బ్రాండ్ అని స్పష్టం చేశారు. ప్రభుత్వం పెన్షనర్ల పట్ల చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకే బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తున్నామన్నారు. వికలాంగులకు రూ.6000, తో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు ఇతర పెన్షన్లన్ని డబుల్ చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వికలాంగులు, పెన్ష నర్లందరూ భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా విపక్ష పార్టీ నేతలు, పనులు, పెన్షనర్లు మందకృష్ణ మాదిగను మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎమ్మార్పీస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్, దయ్యాల హనుమంతు, మాట్ల బుచ్చయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, జంబుకు నర్సయ్య, ఎండి ఫిరోజ్ బాబా, ఓం ప్రకాష్, గట్ల సాయి ప్రసాద్, ఎర్ర నర్సయ్య, అఖిల్ రెడ్డి, రెడ్ల రమేష్, కేరళ శ్రీను, ఓదురి రాజు, గోందు రాజకుమార్, చెన్నారెడ్డి, బుక్కీ లత, తదితరులు పాల్గొన్నారు.

## మూట పెల్లి కొత్తపేట మధ్యలో కల్వరట్టు తెగిపోయి ప్రయాణికులకు తీవ్రంతరాయం

## శాశ్వతంగా తాళ్ల వోర్రెపై బ్రిడ్జి నిర్మించాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్

**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 2. ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూట పెల్లి తాళ్ల వొర్రె తెగిపోయి గత వారం రోజుల నుండి రాకపోకలు బంద్ అయ్యాయి రెవెన్యూ అధికారులు మండలా ప్రజా పరిషత్ అధికారులు పంచాయతీ అధికారులు చూసి వెళ్లారు ఈరోజు మూటపెల్లి మరియు కొత్తపేట రెండు గ్రామాల మధ్యలో ఉన్న తాళ్ల ఒర్రె రోడ్డు మళ్ళీనీళ్లు పొంగడము తో మా ఊరి ప్రజలు ప్రయాణికులు సమస్యతో తంటాలు పడు తూన్నారు, రెండు సంవత్సరాల క్రితం ఈ రహదారిపై తాత్కాలిక మరమ్మతులు చేసి, మట్టి, రాళ్లు వేసి వంతెనలా తయారు చేశారు. కానీ ప్రతి వర్షాకాలంలోనే ఆ పనులు వృథా అవుతున్నాయి.



ప్రస్తుతం వర్షాల వలన నీరు ఉధృతంగా ప్రవహించి రహదారి పూర్తిగా మునిగిపోయింది. వాహనాలు మరియు కాలినడకన వెళ్లడమూ ప్రమాదకరంగా మారింది. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర వైద్యసేవలు అందుకునే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.ఇకపై తాత్కాలిక పనులు కాకుండా, ప్రజలు శాశ్వత పరిష్కారం కోరుతున్నారు. గ్రామస్తుల జీవన ఆధారానికి దారి అయిన ఈ రహదారి పునర్నిర్మాణం, బలమైన వంతెన నిర్మాణం చేపట్టడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా మారాలి, లేకపోతే ప్రతిసారి ఇదే సమస్య పునరావృతమై ప్రజల జీవనం పై భారం పడుతూనే ఉంటుంది. ఇకనైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో వంతెన నిర్మాణం చేపట్టవలసిందిగా మూటపెల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు
ఈ విషయంపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి మోరపెట్టుకోగ దృష్టికి తీసుకువెళ్లగా అతను కల్వర్టు చూసి వెంటనే ఇంజనీరింగ్ అధికారులతో అలాగే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో మాట్లాడి తక్షణమే ఈ బ్రిడ్జి నిర్మించాలని శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి సీతక్కను మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు

# అనుచిత వాక్యాలు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్!!

## యాలాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**యాలాల సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, అతని సోదరుడు శ్రీనివాస్ రెడ్డి పై ఆరోపణలు అనిచిత వాక్యాలు చేస్తే ఊరుకునేది లేదని యాలల మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు యాలాల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణల పై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీధర్, బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు




అమృతయ్య, మాజీ పార్టీ అధ్యక్షులు భీమయ్య, హనుమంతులు మాట్లాడుతూ..
తాండూరు ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ యాలాల మండల నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే పై అతని సోదరుడు శ్రీనివాస్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, అతని సోదరుడు శ్రీనివాస్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. ఆరోపణలు చేసే ముందు నిజానిజాలను బయటపెట్టాలని ఒక రుజువు అన్న చూపించాలని అన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకులు కానీ రుజువును చూపించలేదని మండిపడ్డారు. ఇష్టం ఉన్నట్లుగా ఆరోపణలు చేస్తే అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఇకనైనా తమ పద్ధతిని మార్చుకోవాలని లేదంటే దేనికైనా సిద్ధంగా ఉంటామని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగం హనుమంతు, కలాల్ చంద్రశేఖర్, రాజు, వీరేశం, వికాస్ జోషి, వెంకటయ్య తదితరున్నారు.

## బిబిపేట గ్రామం లో త్రోవ్వను కబ్జా చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోని,ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలి

### -గ్రామ కార్యదర్శి, మండలాధికారి కి గ్రామంప్రజలు వినతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03రిపబ్లిక్ న్యూస్**
కల్హేర్ మండలంలోని బిబిపేటలితాత ముత్తాతల కొన్ని వందల సంవత్సరాల నుండి నడిచిన గ్రామం లో త్రోవ్వను కబ్జా చేసిన విట్ట గౌడ్,బిబిపేట గ్రామానికి చెందిన కల్లు కాంపౌండ్ నుండి మా తాతలు ముత్తాతలు అదే దారి వెంబడి నడవడం జరిగింది.నేడు ఆయన ఇష్టారాజ్యంగా ఆ దారిని కబ్జా చేసి వేరే మార్గంలో వెళ్ళమని చెప్పి మరియు రాళ్లతో తేట్టే నిర్మించడం జరిగింది. ఎందుకు నిర్మిస్తున్నావని ఆ కాలనీవాసులు అడిగిన వారందరి పైన దౌర్జన్యం చేస్తున్నాడు.దయచేసి గ్రామ కార్యదర్శి మరియు మండల అధికారులు ఈ విషయంలో దయచేసి మా గ్రామంలోని ఎంతోమంది నడిచే దారిని తను కబ్జా చేస్తూ ఉంటే గ్రామ పెద్దలు అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్లుగా ఏమీ తెలియనట్టుగా వ్యవహరించడం చూస్తుంటే ఆశ్చర్యం కలిగిస్తుంది.ఆ బాటన వెళ్లే వారందరూ కూడా చెవులు కొట్టుకుంటున్నారు కానీ ఇందులో గ్రామ పెద్దలు విట్టల్ గౌడ్ అనే వ్యక్తి తన డబ్బుకి లోబడి తన మాటనే మాట్లాడుతూ తనకు గ్రామ పెద్దలు మద్దతుగా ఉన్నారని భయంతో గ్రామ ప్రజలంతా భయాందోళనకు గురవుతున్నారు. వాళ్లు డబ్బుతో ఏదైనా చేయగలరని ఈ సామాన్య జనం భయంతో భయపడుతున్నారు.నల్లవాగు నుండి వచ్చే కాలువ ఒడ్డున రోడ్డు నిర్మించుకోవాలని చెప్పి దౌర్జన్యం చేస్తున్నారు అది ఇరిగేషన్ సంబంధించినటువంటి కాలువ బొడ్డు దానికి సంబంధం లేకుండానే తాత ముత్తాతల నుండి నడవడం జరిగింది కాబట్టి ఇది ఒక్కరి సమస్య కాదు ఊరి సమస్య కాబట్టి తొందరగా గ్రామ కార్యదర్శి మరియు మండల అధికారులు స్పందించి ఈ సమస్యను త్వరగా పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.



## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు సట్ట సతీష్ ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ 54వ జన్మదినం సందర్భంగా స్థానిక ధరూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు అన్న ప్రసాద కార్యక్రమం చేశారు. అనంతరం చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేనకులు సట్ట సతీష్, శేఖర్ ( చింటూ), కాచం గణేష్, మానాల నటరాజ్ , గుడిసె లవ్ కుమార్, గుగ్గిల శివకుమార్, వురేడి శ్రీకాంత్, అనంతుల సతీష్, బెజ్జారపు శివకుమార్, కటకం సురేష్, కస ప్రణయ్, బింగి నవీన్, గుండేటి సాయి కృష్ణ,జోగ కళ్యాణ్,గంగారెడ్డి, ముత్యం హరీష్ లతోపాటు జనసేనకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు సంతానం నిబంధనను ఎత్తివేయాలి

### - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లె వెంకటేష్ యాదవ్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02( రిపబ్లిక్ న్యూస్)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు సంతాన పరిమితి నిబంధనలను ఎత్తివేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ యువజన విభాగం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో కొన్ని సవరణలు చేయాలనే యోచనలో ఉన్నందున ఇద్దరు సంతానం పరిమితి నిబంధనలను పరిగణలోకి తీసుకొని సడలింపు చేసి, ఇద్దరి సంతానం నిబంధన ఎత్తివేసి ఎన్నికల్లో పోటీకి అందరికీ అవకాశం కల్పించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు సంతానం నిబంధనలను సవరించి, మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కువ సంతానం ఉన్న పోటీ చేసే అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాబోయే స్థానిక ఎన్నికల్లో పంచాయతీరాజ్ చట్ట సవరణ చేసి, ఎక్కువ సంతానం ఉన్న వారికి కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని అన్నారు.



## కోరుట్లలో ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు





**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జనసేన పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను జనసైనికులు, వీర మహిళలు, జనసేన పార్టీ నాయకుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణంలో నెలకొల్పిన జనసేన పార్టీ నియోజకవర్గ మట్టి గణపతి మండపం వద్ద ఉదయం వినాయక, హనుమాన్ పంచామృత అభిషేకాలతో వేడుకను ప్రారంభించి అనంతరం మహా అన్నప్రసాద వితరణను నిర్వహించారు. జనసైనికులు, వీర మహిళలు, నాయకుల సమక్షంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కేక్ కటింగ్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు, సురేష్, అనిల్, విజయ్, సాయికృష్ణ, కరుణాకర్, అభినవ్, రంజిత్, సురేష్, సంపత్, ఆనంద్, నాగార్జున, రాకేష్, నరహరి, రమేష్, గణేష్, గంగాధర్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2:**
రామకుప్పం మండల కేంద్రం వైయస్సార్ సర్కిల్ నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఆయమయంలో ఉన్నప్పుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టి రైతుల పట్ల ఆపద్బాంధవుడు అయ్యాడని అదే కాకుండా, 2004లో రైతులు రుణాలు మాఫీ చేయడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా 108 ఆరోగ్యశ్రీ అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు .ఈ కార్యక్రమంలో మండల స్థాయి సీనియర్ నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు



## రిపోర్టర్ రమేష్ ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు శ్రీశైల్ రెడ్డి



**బషీరాబాద్, సెప్టెంబర్ 03 ( ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మండల రిపోర్టర్ రమేష్ గత కొన్ని రోజులుగా (సయాటికా) అనారోగ్యముతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి బాబాయ్ శ్రీశైల్ రెడ్డి పరామర్శించారు. రమేష్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని సూచించారు ఆయన తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజు పటేల్ (నర్సిరెడ్డి),తాహెర్ ఉన్నారు.

## నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత బియ్యం పంపిణి చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం గ్రామ కేంద్రం లో రైతు వేదిక హాల్ లో నూతన రేషన్ కార్డు ఉచిత బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాలకు రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే పల్లెలకు ఇందిరమ్మ గృహాలు. ఉచితంగా 200యూనిట్ కరెంట్ అక్కచెల్లమ్మలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళామణులకు 500 కు సిలిండర్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లు. ఎంపీటీసీ లు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు, స్థానిక ఎస్పై మధుసూదన్ రెడ్డి, తాసిల్దార్,మండలం నేతలు వార్డు సభ్యులు కార్యకర్తలు అధికారులు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.







## ఆడే. గజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ మాల సంక్షేమ సంఘం సభ్యులు.

**స్మశానవాటిక వద్ద రెండు రోజుల్లో బోరు వేయిస్తా మరియు కమ్యూనిటీ హాల్ కు 5 లక్షలు, స్మశానవాటికకు సీసీ రోడ్డుకు త్వరలో నిధులు మంజూరు చేస్తా. ఆడే. గజేందర్.**

**నేరడిగొండ 2 సెప్టెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే.గజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ మాల సంక్షేమ సంఘం సభ్యులు ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్మశానవాటిక వద్ద రెండు రోజుల్లో బోరు వేయిస్తానని మరియు కమ్యూనిటీ హాల్ కు 5 లక్షలు, స్మశానవాటికకు సీసీ రోడ్డు త్వరలో మంజూరు చేస్తానాని ఇందిరమ్మ ఇండ్లు కానీ మరి ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆడే.గజేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో బోత్ మాల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బత్తుల.ఉషన్న, మాజీ అధ్యక్షులు బక్కువారి.రామయ్య, అర్ష.భూమన్న, ఏరోల్లా. రమేష్, బక్కువారి.నారాయణ, అర్ష.రవి, కరుణాకర్ నాయకులు బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మే.మహేందర్, సీనియర్ నాయకులు బొజ్జా. సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## స్టేట్ మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇంటిమాల ప్రవీణ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్2 (రిపబ్లిక్ న్యూస్)**
స్టేట్ మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఇంటిమాల ప్రవీణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా మంగళవారం నాడు కలవడం జరిగినది. కూటమి నేతలతో కలసి స్టేట్ మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఇంటిమాల ప్రవీణని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



## వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2(రిపబ్లిక్ న్యూస్)** ధర్మారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారుమండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి %మా=% గారు చేసిన సేవలు మరువలేనివి,పేదలకి ఉచిత విద్యుత్,పంట నష్టం జరిగిన రైతులకి భరోసా,పేదలకి ఉచిత వైద్యసేవలు అందించడానికి ఆరోగ్యశ్రీ ప్రారంభించారు,వృద్ధాప్య పింఛన్లు,పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్,దళితులు,వెనకబడిన వర్గాల అభివృద్ధికి అనేక పథకాలను,పేదలకు గృహ నిర్మాణ పథకాలు,ఐటీ రంగం,పరిశ్రమలకు ప్రోత్సాహం,రోడ్లు,విద్యుత్,మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మెన్ రూప్ల నాయక్ వైస్ చెర్మెన్ ఆరిగే లింగయ్య యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి కరేటి వేణు దేవి జనార్ధన్ కొత్త నర్సింహులు పాలకుర్తి రాజేశం అంజయ్య మెండే మహేందర్ ఐరుపల్లి శ్రీనివాస్ డైరెక్టర్లు రాజేశం గంధం మహిపాల్ జనగామ తిరుపతి ఓరం చిరంజీవి బొల్లి స్వామి బుట్టిసాగర్ దేవి అఖిల్ లచ్చయ్య మెడవేని తిరుపతి లావణ్య రాజేందర్ రెడ్డి రాజలింగయ్య శ్రీనివాస్ నాగరాజు విరుపల్ ఉత్తమ్ రాజయ్య సాగంటి కొండయ్య చెనెల్లి సాయి మండల నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ఎల్. ఓ.సి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం మద్వార్ తాండకు చెందిన తుకారాం నాయక్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చులకు 1,50,000(ఒక లక్ష యాభై వేల) రూపాయల లిఎల్. ఓ.సి చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి,వారితోపాటు మాజీ సర్పంచ్ రాజు నాయక్, మున్యా నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్,సొసైటీ డైరెక్టర్ జయరాం, మారుతి, శంకర్ తదితరులు ఉన్నారు.





## ప్రజా నాయకుడు డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన మండల వైయస్సార్సీపి నాయకులు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 02**
రామసముద్రం మండల వైయస్సార్సీపి కన్వీనర్ కేశవ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నందు మంగళవారం రోజున ఘనంగావైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ"వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజల గుండెల్లో ఎప్పటికీ స్థిర స్థాయిగా నిలిచేపోయే మహానేత అని ఆయన చేసిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలు రాష్ట్రానికి ప్రజలకు జీవనాధారం అని
రైతుల రుణమాఫీ –కష్టాల్లో ఉన్న రైతులకు భరోసా ఉచిత విద్యుత్ – రైతు బావులకి జీవం
ఆరోగ్యశ్రీ –పేదలకు జీవదాయకం పాఠశాలల అభివృద్ధి – పిల్లల భవిష్యత్తుకు పునాది
జలయజ్ఞం – కోట్ల ఎకరాలకు నీటి పునరుజ్జీవనం మహిళా సంక్షేమం – స్వయంసహాయక సంఘాలకు బలంఉద్యోగ కల్పన – వేలాది యువతకు ఉపాధి ఆయన చూపిన దారిలోనే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నడుస్తున్నారు"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మరియు జడ్పీటీసీ రామచంద్రారెడ్డి, స్టేట్ జనరల్ సెక్రటరీ గేవన్న,ఎంపీపీ కుసుమ కుమారి,వైస్ ఎంపీపీ రమణారెడ్డి,మాజీ మండల్ కన్వీనర్ భాస్కర్ గౌడ్, రాధారెడ్డి సుబ్బారెడ్డి, దొడ్డిపల్లి ఆనంద,రెడ్డి వీరే గౌడు,ఈశ్వర్ రెడ్డి,జయరాం రెడ్డి,బాలాజీ,తిమ్మయ్య,రమణ,వెంకటరమణ ,చెన్నకేశవులు, సుభోస్,శ్రీనివాసులు రెడ్డి,రమణారెడ్డి,ఉదయ శంకర్ రెడ్డి, సర్దార్,దొరబాబు, తిప్పరాజు,విశ్వనాథరెడ్డి,డాక్టర్ ప్రకాష్,రెడ్డి శేఖర్, వేణుగోపాల్,అంబరీష్, ఆదినారాయణ,టక్ క్రిష్ణప్ప, నారాయణస్వామి,శివ,భాస్కర,జబి,ఇమ్రాన్ మరియు వైయస్సార్ కుటుంబ సభ్యులైన జిల్లా,మండల,పంచాయతీ స్థాయి నాయకులు,పార్టీ కార్యకర్తలు అభిమానులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మెగా డిఎస్సీ పోస్టులలో కోసిగి,కౌతాళం మండలాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**మంత్రాలయం సెప్టెంబర్ 02:(రిపబ్లిక్ న్యూస్):-** మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ 1 కి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో దేశంలోనే వెనకబడిన కోసిగి,కౌతాళం,మండలాలలో ఉపాధ్యాయుల లేక అక్షరాస్యత శాతం పూర్తిగా తగ్గింది అన్నారు అలాగే ఏకపాధ్యాయ పాఠశాలలు రెండు మండలాలలో అధిక సంఖ్యలో ఉన్నాయి కౌతాళం మండలానికి ఉపాధ్యాయులు లేని పాఠశాలలు కూడా ఉన్నాయని అన్నారు కోసిగి మండలానికి 523,మంది టీచర్స్ పోస్టులు ఖాళీ ఉంటే అక్కడ ప్రైమరీ ఉపాధ్యాయులు 35 మంది హైస్కూల్ ఉపాధ్యాయులు 80 మంది మాత్రమే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు, 405, పోస్టులు ఖాళీగా



ఉన్నాయని అన్నారు అలాగే కౌతాళం మండలం,గ్రామాలలో,58 పాఠశాలల ఉన్నాయి ఇందులో 15 హైస్కూల్స్, 3 యుపి స్కూల్స్, 30 ప్రైమరీ స్కూల్స్ ఉండగా 55, మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు 66 మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు తెలిపారు అలాగే కౌతాళం మండలం,13,885 మంది విద్యార్థులకు సబ్జెక్టులకు సరిపడే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్యకు దూరమై కూలీ నాలి చేసుకుంటూ వలసలు వెళుతున్నారు అన్నారు అంతేకాకుండా ఇష్టం సారంగా డిప్యూటేషన్ మీద వేరే చోట డ్యూటీలకు వెళుతున్నారు అలాంటి వారిని పై చర్యలు తీసుకొని డిప్యూటేషన్ మీద ఉన్న ఉపాధ్యాయులు రిలీవ్ చేయాలి అన్నారు అలాగే మెగా డీఎస్సీ ద్వారా ఖాళీ గా ఉన్న రెండు మండలలా టీచర్ పోస్టులను భర్తీ చేసి కోసిగి,కౌతాళం మండలం అక్షరాస్యతను పెంచేందుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో టీచర్ లేని పాఠశాలలకు తాళాలు వేసి బందు నిర్వహిస్తామని హెచ్చరించారు

### స్పందించిన అసిస్టెంట్ డైరెక్టర్

ముందు అక్షరాస్యత వెనుకబడిన ప్రాంతాలు. కోసిగి,కౌతాళం మండలాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని వాటితో పాటు రెండు మండలాలలో ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమిస్తామని, తర్వాత సబ్జెక్టు వారీగా నియమిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎస్ ఎఫ్ సిటీ ప్రెసిడెంట్ అభి,రవి సిమోన్ తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరులో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**చెన్నూర్, సెప్టెంబర్ 02. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా, చెన్నూర్ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్ పిలుపు మేరకు జనసేన రాష్ట్ర నాయకులు సిద్ధూ ఆధ్వర్యంలో చెన్నూర్ ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కార్యకర్తలు, అభిమానుల కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణా రాష్ట్ర ఇంచార్జ్ సిద్దు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ప్రజలకు సేవ చేయాలనీ, ఆంధ్రప్రదేశ్ కు సీఎం అవ్వాలని చెన్నూర్ నియోజకవర్గం ప్రజలకు తరపున కార్యకర్తల తరపున పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చెన్నూర్ జనసైనికులు మామిడి సాయి రాజా, రవికిరణ్, లక్ష్మణ్, బాలు, సాయికృష్ణ, రమేష్, విజయ్ కుమార్, నవీన్, తిరుపతి, రమేష్ అరిగేళ్ల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 2, (ప్రజా రిపబ్లిక్ )**మంగళవారం నాడునంద్యాల జిల్లా ఆళ్లగడ్డ తాలూకా శిరివెళ్ల మండలం కేంద్రంలో జనసేన పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కన్వీనర్ పసుల నరేంద్ర ఆధ్వర్యంలో ఈ వేడుకలు విశేషంగా నిర్వహించబడ్డాయి. పవన్ కళ్యాణ్ రాజకీయ నాయకుడే కాకుండా ప్రజల కోసం పోరాడే నాయకుడని భావించే అభిమానులు , పార్టీ కార్యకర్తలు విస్తృతంగా హాజరై వేడుకలకు మరింత వైభవాన్ని చేకూర్చారు.శిరివెళ్ల మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో ప్రధాన అర్చకులు కేశవ శర్మ చేత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆయుష్షు , ఆరోగ్యం , విజయాలు కలగాలని కోరుతూ పలు పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం జనసేన నాయకులు , స్థానిక కార్యకర్తలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో భాగమయ్యారు.తరువాత నంద్యాల పట్టణంలో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి పసుల నరేంద్ర హాజరై స్వయంగా రక్తదానం చేశారు. రక్తదానం అనేది పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ప్రజలకు ఉపకరించే మంచి పనులను ప్రోత్సహించే ఆలోచనల భాగమని ఆయన పేర్కొన్నారు. రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలు రక్షించబడతాయని , ఇది పవన్ కళ్యాణ్ చూపిస్తున్న మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు వందల మంది యువకులు రక్తదానంలో పాల్గొనడం విశేషం.ఆ తరువాత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలతో ఆనందాన్ని పంచుకున్నారు. అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై "జై పవన్ కళ్యాణ్", "జనసేన జిందాబాద్" నినాదాలతో కార్యక్రమ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా పసుల నరేంద్ర మాట్లాడుతూ %-% పవన్ కళ్యాణ్ అనేది ఒక వ్యక్తి కాదు , ఒక ఉద్యమం. ఆయన నాయకత్వం వల్ల రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఆశలు పుట్టాయని , ఆయన చూపుతున్న మార్గంలో జనసేన పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు.పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు కేవలం పూజలు , కేక్ కటింగ్‌కే పరిమితం కాకుండా , సమాజానికి ఉపయోగపడే రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడం ప్రత్యేకత. స్థానికంగా పేదలకు భోజన వితరణ , విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి చిన్న చిన్న సేవా కార్యక్రమాలు కూడా ఈ వేడుకలలో భాగంగా జరిగాయి.మొత్తం మీద సిరివెళ్ల మండలంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా , సేవా కార్యక్రమాలతో కూడిన ప్రజా వేడుకలుగా మారాయి. ఈ కార్యక్రమంలో అభిమానులు , కార్యకర్తలు , స్థానిక ప్రజలు సమిష్టిగా, అంజి, చంద్రశేఖర్, భవాని, సచిన్, సురేష్, వంశీకృష్ణ, జమాల్ బాషా, రాజ్ కుమార్, శివ, మధు, పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

# స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించిన చల్ల రామచంద్ర రెడ్డి

**పుంగనూరు ప్రతినిధి 02 సెప్టెంబరు రిపబ్లిక్ న్యూస్** నేడు జరగబోయే స్త్రీ శక్తి మహాసభను ఏర్పాటు చేయడానికి పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి, చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటులను పరిశీలించారు. బస్టాండ్ సమీపంలో



నుంచి గోశాల దగ్గర వరకు స్థలాన్ని పరిశీలించారు. ఎక్కడ ప్రజలకు ఎటువంటి సమస్య జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, అలాగే బోజన ఏర్పాట్లు దగ్గర కూడా క్యూ లైన్లు పాటించాలని, వివిధ ఏర్పాట్లు చేయాలని చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేశ్వరరావు, సీఐ రాంభూపాల్, నాయకులు బోయకొండ సుబ్బు, అర్జున్ రాయల్,ఆవుల పవన్, మనిసింగ్, వెంకటరమణ, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి చౌడేపల్లి మండల నాయకులు

**చౌడేపల్లి సెప్టెంబరు 02 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం నందు చౌడేపల్లి మండల నాయకులు వైయస్సార్ కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషన రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే ఒక ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ , ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, పావలా వడ్డీ, జలయజ్ఞం, పథకాలతో ఆయన తెలుగు ప్రజల్లోనే కాదు దేశంలో కూడా తనకంటూ ఒక ముద్ర సంపాదించుకున్న నేత. చనిపోయిన కూడా ఈ రోజుకి కూడా ప్రజల గుండెల్లో బతికున్నటువంటి నాయకుడు ఎవరైనా ఉన్నారంటే కేవలం వై.యస్. రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు, మాజీ బోయకొండ ఆలయ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు రుక్మిణమ్మ,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి ,మాజీ ఎంపీపీ అంజిబాబు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి,రాష్ట్ర యువజన విభాగా ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్, రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి కళ్యాణ్ భరత్, వైఎస్ఆర్సిపి పార్టీ గ్రీవెన్స్ కార్యదర్శి పవన్ కుమార్,వరుణ్ ,ఓబుల్ రెడ్డి, పరికిదోన బాబు ,రెడ్డప్పరెడ్డి, షంషేర్, నిన్న భాస్కర, రమేష్ రెడ్డి, శ్రీరాములు, సుబ్రమణ్యం రాజు, సద్దాం, వెంకటరెడ్డి, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





# దసలి పట్టు రైతులపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యాలు ఆపాలి

**- తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ - దసలి పట్టు పరిశ్రమపై, పురుగుల పై ఆధారపడిన రైతులపై జీవిస్తున్న ఆదివాసీల, పేదల పై అటవీ అధికారుల దాడుల ఆపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం శోభన్ డిమాండ్ చేశారు.**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02. (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** చెన్నూర్ పట్టణంలోని స్థానిక తాపీ మేస్త్రి కార్మిక భవనంలో తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శోభన్ హాజరై మాట్లాడుతూ.. చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గంలోని సుమారు 1000 మందికిపైగా ఆదివాసీలు, పేదలు మూడు తరాల కాలంగా అడవిపై ఆధారపడి అడవిలోని మద్ది చెట్లపైన పట్టుపురుగులను పెంచి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ఎంతో కృషి చేస్తున్నారు. గత ఆరు దశాబ్దాల కాలంలో వారికి కేటాయించిన కంపార్ట్మెంట్ లోనే వారు పట్టు పురుగులను సాగు చేస్తున్నారు. దశలి కాయల ఉత్పత్తి లో అనాదిగా మంచిర్యాల జిల్లా దశలి నిరుపేద ఆదివాసీ కుటుంబాలకు దశలి పట్టు పరిశ్రమ ఆలంబనగా ఉంటూ వస్తుంది. మంచిర్యాల జిల్లా దశలి పట్టు కాయల ఉత్పధనలో అగ్ర స్థానంలో ఉన్నది. దేశంలోనే మంచి నాణ్యత కలిగిన పట్టు గుడ్లను చెన్నూర్ కేంద్రం నుండి అందిస్తున్నారు. దేశంలోనే దశలి పట్టు గుళ్ళూ పండించడంలో ప్రథమ స్థానంలో మంచిర్యాల జిల్లా ఉంది. ప్రభుత్వానికి కూడా అదనపు ఆదాయాన్ని అందిస్తున్నారు. దసిలిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు, పేదలకు మరే ఇతర ఆదాయలు లేవూ. కనీసం వ్యవసాయ భూమి కూడ లేదు, పట్టు



పురుగుల పెంపకమే వీరి ప్రధాన జీవనాధారం, అన్నం తినే చేయినీ ఎవరైనా నరుకుంటారా అని ప్రశ్నించారు. వారికి తిండి పెట్టే పంట దశలి అలాంటి ఆదివాసులను, పేదలను అడవిని ధ్వంసం చేస్తున్నారనే పేరుతో వాళ్ల వేసిన పట్టుపురుగులను చెట్లపై నుండి కింద పడేయడం, పట్టపురుగులు చనిపోయేలా చేయడం, పట్టు పురుగులను నీటిలో పడేయడం, వాటిని కాపాడుకునేందుకు అడవిలోకి వెళ్లిన రైతులను కిడ్నాప్ చేయడం, ఫారెస్ట్ ఆఫీసులో బంధించి వేధింపులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా అటవీశాఖ అధికారుల వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం అడవి ఉత్పత్తులపైన జీవించే హక్కు ఉన్నప్పటికీ చట్టాన్ని తుంగలో తొక్కి ఆదివాసీల, పేదల బ్రతుకులను ఫారెస్ట్ శాఖ అధికారులు ప్రశ్నార్థకం చేస్తున్నారని అన్నారు. ఒకపక్క వ్యవసాయ భూమి వారికి లేదని, మరోపక్క పట్టుపురుగుల పెంపకం కూడా కోల్పోతున్నారని తెలిపారు. పట్టుపురుగుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నవారు ఊరు విడిచిపెట్టి వలసలు పోయే దుస్థితికి అటవీ అధికారులు తీసుకువస్తున్నారని అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు రక్షణ కల్పించి, ఆదివాసీలను, పేదలను వేధిస్తున్న అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని, దసలి పట్టు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నవారి ఉపాధిని కాపాడాలని, ఫారెస్ట్ శాఖ అధికారుల దౌర్జన్యాలు అరికట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోదంకి చందు రైతు సంఘం జిల్లా నాయకులు, కావేరి రవి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, రైతు సంఘం నాయకులు కుమ్మరి బాపు, దుర్గం శంకరయ్య, ముద్ర కోల తిరుపతి, కె. అంకక్క, పానెం రాజన్న, నాగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి







**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అనంతపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఘన నివాళి. అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వైసీపీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి, నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి అనంత, వైసీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి,తపోవనం, నగరంలోని 4వ రోడ్డులో స్పందన ఫౌండేషన్‌లో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.

### రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలు
### అనంత వెంకటరామిరెడ్డి

ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా లక్షలాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రైతు రాజ్యం తీసుకొచ్చి పేద బడుగు బలహీన మధ్యతరగతి హృదయాల్లో ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావడంలో ఆయన కృషి మరువలేని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకువచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి చెందుతుందన్నారు.విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేసి,ఆరోగ్యశ్రీ పథకంతో సామాన్యులకు కూడా కార్పొరేట్ వైద్యం అందించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. వైఎస్ హయాంలో తెచ్చిన 104, 108 వాహనాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఈ సందర్భంగా ఆయనను కొనియాడారు.గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అని, ఇరిగేషన్ ప్రాజెక్టలను నిర్లక్ష్యం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక వ్యవసాయాన్ని పండుగ చేశారన్నారు. చివరకు చంద్రబాబు కూడా వైఎస్ బాటలోనే నడవాల్సి వచ్చిందినీ గుర్తు చేశారు. రాయలసీమకు కృష్ణా జలాల కోసం అనేక పోరాటాలు జరిగాయి. ఎన్టీఆర్, చంద్రబాబు పునాదులకే పరిమితమయ్యారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి



అయ్యాక హంద్రీనీవాను పరుగు పెట్టించారు.వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన సాగిందనీ, పేద వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేసామని తెలియజేశారు. వైఎస్ ప్రారంభించిన సంక్షేమ పథకాలను ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వాలు కూడా నిలిపివేసే పరిస్థితి రాలేదంటే ఆయన తెచ్చిన పథకాలు ఎంత గొప్పవో అర్థం చేసుకోవచ్చన్నారు.వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్ ఆశయ సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందన్నారు.హంద్రీనీవాను నేటి పాలకులు స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. 6 లక్షల ఎకరాలకే కాకుండా ఇంకా ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనికోసం పోరాటాలు చేస్తామని జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి తెలిపారు.

# మోడి, రాహుల్, రేవంత్‌లు తెలంగాణ దొంగలు

**తెలంగాణను దోచుకునేందుకు వచ్చారు.**

**కార్యకర్తలను సిద్ధం చేస్తాం**

**రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్**

**తాండూరు, సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణను దోచుకునే విధంగా కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్రలు చేస్తూ, రాజకీయాలు చేస్తున్నాయని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్ మండిపడ్డారు. మంగళవారం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ...భారత రాజ్యాంగంను బీజేపీ పార్టీ తప్పు దోవ పట్టిస్తుందని, ఒక వైపు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాజ్యాంగం పై ఉద్యమాలు చేస్తుంటే




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిజెపి తరహా రాజ్యాంగాన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సీబీఐ. ఈడీ, ఐటీ శాఖలు అన్ని ప్రధాని నరేంద్రమోడి చెప్పున్న విధంగా చేస్తున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై సీబీఐ కు సీఎం రేవంత్ రెడ్డి ఇస్తామని అనడం ఎంతవరకు చూస్తే మీకే అర్థమవుతుందని, అది సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న కాగ్ నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదని చెపుకుంటూనేతెలంగాణలో పీసీ ఘోస్ కమిషన్ ఏర్పాటు చేయటం ఏమిటంటే ప్రశ్నించారు. ఇప్పుడు కమిషన్ నివేదికలో ఏమీ లేకపోవడంతో సీబీఐకి అప్పగిస్తామని ఇలా కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుటుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 13 జిల్లాల ప్రజలు, రైతులు తాగునీరు, సాగునీరు పొంది సంతోషంగా ఉన్నారని అన్నారు.మోడి, రాహుల్ గాంధీ. రేవంత్ రెడ్డిలు తెలంగాణ ను దోచుకునేందుకు తెలంగాణలో పడ్డారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలనే కుట్ర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. భూమీ ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉంటడం ఖాయమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలుపొందుతుందని ఇందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రం శ్రీధర్, దత్తాత్రేయరావు ఉన్నారు.

# నంద్యాల మున్సిపాల్టీలో అక్రమాలకు సులభ్ మార్గం

## అధికారుల అవినీతి కంపు - సులభ్ బిల్లులలో లక్షల రూపాయల చేతివాటం




మురికి కూపాలుగా ఉన్న సులబ్ కాంప్లెక్స్

**నంద్యాల సెప్టెంబర్ 2( రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా పలు చోట్ల సులభ్ కాంప్లెక్స్‌లను మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సులభ్ కాంప్లెక్స్‌లు శానిటరీ విభాగంలో లక్షల రూపాయలను ఆర్జించే అక్రమ కేంద్రాలుగా మారి అధికారుల అవినీతి కంపు కొడుతున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. పట్టణంలో సుమారుగా 44 సులభ్ కాంప్లెక్స్‌లు మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో 8 సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వహణ ప్రవేట్ వ్యక్తులకు అప్పగించారు. వీటిని ప్రవేట్ వ్యక్తులు ప్రజల నుండికొంత రుసుం వసూలు చేసి నిర్వహిస్తున్నారు. మిగిలిన సులభ్ కాంప్లెక్స్‌లను మున్సిపాలిటీలోని శానిటరీ విభాగం సిబ్బంది నిర్వహిస్తున్నారు. మున్సిపాల్టీ నిర్వహిస్తున్న సులభ్ కాంప్లెక్స్‌లలో కేవలం యూరినల్ సౌకర్యం మాత్రమే ఉంటుంది. ఒక సులభ్ కాంప్లెక్స్ నిర్వహణకు ప్రతి నెల రూ. 50 వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. మున్సిపాల్టీ ఆధ్వర్యంలోని మొత్తం సులభ్ కాంప్లెక్స్‌లకు ప్రతి నెల రూ. 7 లక్షల ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కానీ సుమారు రూ.5 లక్షల వరకు శానిటరీ అధికారులు ప్రతినెల చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు పుకార్లు షికార్ చేస్తున్నాయి. అంటే సంవత్సరానికి సుమారు రూ.60 లక్షల వరకు శానిటరీ విభాగంలో ముగ్గురు అధికారులు వాటాలు వేసుకొని పంచుకుంటున్నట్లు గుసగుసలాడుకుంటున్నారు. అంతే కాకుండా కొన్ని చోట్ల అసలు సులభ్ కాంప్లెక్స్ లేకుండానే నిర్వహణ ఖర్చులు వ్రాసి దొంగ లెక్కలతో బిల్లులు చూపడం వీరి అవినీతికి పరాకాష్టగా పట్టణ ప్రజలు నివ్వెరపోతున్నారు. ఈసులభ్ మయిన అవినీతి కంపు దాదాపుగా 6 సంవత్సరాలకు పైగా కొన సాగుతొందని సమాచారం. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ చాలా సంవత్సరాలుగా కొన సాగుతున్న సులభ్ మయిన చేతివాటంలో వాటాలు ఆశించకుండాఅవినీతి కంపు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

**-కమీషనర్ శేషన్న**



సులభ్ కాంప్లెక్స్‌ల నిర్వహణలో అవినీతి నా దృష్టికి రాలేదు. శానిటరీ విభాగంలో అవినీతికి పాల్పడినట్లు రుజువులు వుంటే వెంటనే చర్యలు తీసుకుంటాను.

# మహా నేతకు ఘన నివాళి



బండి ఆత్మకూరులో నివాళి అర్పిస్తున్న వైసీపీ నాయకుల దృశ్యం

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలో వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు దివంగత ముఖ్య మంత్రి,మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి అర్పించారు. మంగళవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి బారెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండ్ ఆవరణలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ దేశు వెంకటరామిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాగల రమణలతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొని నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మనమధ్య లేకపోవడం ఆంధ్ర ప్రదేశ్ కు తీరని లోటు అన్నారు. ఆయన పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఆయన అహర్నిశలు ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపించి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసి చెప్పిన తేదీల ప్రకారం దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కృష్ణ మల్లారెడ్డి, అవుటాల నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, సగిలే కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,మన్నె కుమార్, బురగయ్య, భాస్కర్,పుల్లయ్యలతో పాటు వివిధ గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ బీసీ లో ఉచిత కంటి వైద్య శిబిరం



**నంద్యాల సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలోని ఎస్సార్ బీసీ సర్కిల్1 కార్యాలయంలో మంగళవారం శాంతిరాం మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ఉద్యోగస్తులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు .ఉద్యోగస్తులకు వైద్యురాలు దివ్య కంటి పరీక్షలు చేసి అనంతరం అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు.

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ మెంబర్ భరద్వాజ శర్మకి సతీ వియోగం



చిట్టిబోట్ల లక్ష్మీదేవమ్మ (ఫైల్ ఫోటో)

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్ ):-** బండి ఆత్మకూరు మండలం, బి.కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ చిట్టిబోట్ల భరద్వాజ శర్మకి సతీ వియోగం కలిగింది. ఆయన సతీమణి చిట్టిబోట్ల లక్ష్మీదేవమ్మ 68 మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. లక్ష్మీ దేవమ్మ ఛాతిలో నొప్పి కారణంగా హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబీకులు వివరించారు. విషయం తెలుసుకున్న మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమె మృతి పట్ల వారి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నియోజక వర్గంలో అందుబాటులో లేని కారణంగా భరద్వాజ శర్మను ఫోన్లో పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. కాగా ఆమె మృతదేహాన్ని హైదరబాద్ నుంచి నంద్యాల తీసుకువచ్చారు. బుధవారం ఉదయం ఆమె అంత్యక్రియలు పూర్తి చేయనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు



**ఓర్వకల్లు ప్రతినిధి,, సెప్టెంబర్ 2,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మంగళవారం నాడు ఓర్వకల్లు కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వర్గీయులువైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ప్రియతమ నాయకులు, మహానేత కి.శే., డాక్టర్ వై యస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఓర్వకల్లులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ఓర్వకల్లు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు తదితరులు పాల్గొన్నారు

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**చౌడేపల్లి 02 సెప్టెంబర్ రిపబ్లిక్ న్యూస్** ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కోలా సోమశేఖర,పగడాల రమణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా చేసుకుని రాజకీయాల్లోకి వచ్చి పూర్తిగా ప్రజలకి అంకితమైన నాయకుడు పవన్ కళ్యాణ్ అని భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ మరిన్ని ఉన్నత రాజ్యాధికార పదవులను అందుకుని రాష్ట్ర పురోగతి అభివృద్ధి పై తన మార్కును చూపెడతారన్నారుఅన్నారు. రాష్ట్ర దేశ క్రియాశీలక రాజకీయాలలో పవన్ కళ్యాణ్ పాత్ర ప్రత్యేకమైనది అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి జన సైనికుడు పని చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు హేమంత్ కుమార్, చౌడేపల్లి సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్,మురళి ,లీలా కుమార్ ,హరి, గణశ్యామ్,నరేష్ ,రాజేష్, సాయి కిరణ్, జావిద్, పురుషోత్తం ,కాలేశా ,నాగార్జన,వెంకటరమణ ,చరణ్ తేజ్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లంచాల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్2 (రిపబ్లిక్ న్యూస్)**అర్ధరాత్రి ఆడపడుచులు రోడ్లపై బైఠాయింపా ఊరికి పది బెల్ట్ షాపులు పెట్టి కుటుంబాలను రోడ్డున పడేస్తున్న ఎక్సైజ్ శాఖ బిడ్డలకి కడుపునిండా అన్నం పెట్టడం లేదు కానీ ఆ తండ్రి మాత్రం మందులో తూగుతున్నాడు జగ్గయ్యపేట నియోజకవర్గంలోవైన్ షాప్ లు, బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడా నికి గుడులు బడులు వీరికి నిబంధనలు వర్తిన్సవా? షేర్ మహమ్మద్ పేట గ్రామ సచివాల యం ఎదురుగా గల బెల్ట్ షాపును తీసివేయాలని కోరుతూ రోడ్డుపై కూర్చొని నిరసన తెలియపరుస్తున్న మహిళలు

# జిల్లాలో బీడు భూములు ఎక్కడ కూడా ఉండకూడదు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.ఐ. ఏ.ఎస్.,




**అనంతపురము కలెక్టరేట్ ,సెప్టెంబరు 02,(రిపబ్లిక్ న్యూస్):** స్వయం సహాయక సభ్యులు, రైతు సంఘా సభ్యుల కు సుస్థిరమైన జీవనోపాధి,స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ప్రోజెక్టు మేనేజర్ వి.లక్ష్మ నాయక్, పి డి డిఆర్డీఏ. శైలజ,జిల్లా వ్యవసాయ వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ,పశుసంవర్ధక శాఖ జెడి,ఉద్యాన శాఖల అధికారుల తో కలసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కన్వర్జెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులైన మహిళలు, రైతు సంఘా సభ్యులైన రైతుల కు సుస్థిరమైన జీవనోపాధి,స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల కు సంబంధించిన అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అములు పరిచే సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండి, పట్టణ ప్రాంతాల్లో నే కాకుండా మారు మూల గ్రామాలకు వెళ్లి ప్రభుత్వము అములు పరుస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించినపుడే జిల్లా యంత్రాగం పై ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు. ఎక్కడ కూడా బీడు భూమి ఉండ కూడదని అందులో ఎదో ఒక రకమైన పంట ఉండేలా సంబంధత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బీడు భూమిలో ఉద్యాన పంటలు పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ వంటివి ఉండాలే తప్ప బీడు భూమి వుండకూడదన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న పథకాల పై మండలాల వారీగా,వివిధ రకాల ఉద్యాన పంటలు,డ్రిఫ్, పరిశ్రమల వంటి అంశాలపై విజయగాధలు తయారు చేసి మీడియా ద్వారా ప్రజలలోకి వెళ్ళితే దాని ద్వారా మిగిలి వారు కూడా పథకాలు ఉపయోగించుకుంటారని తెలిపారు. జిల్లా అధికారులు కేర్ స్టడీ చేయాలని తెలిపారు. రైతులు ఏయే పంటలు వేశారు, పంటలు వేయని భూములో ఉద్యాన పంటలు, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు చేసుకునేలా డీఆర్డీఏ, పశుసంవర్ధక శాఖ, సమన్వయం చేసుకొని, ప్రతి కుటుంబానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రోజెక్టు మేనేజర్ మాట్లాడుతూ వ్యవసాయం, ఉద్యాన,పశుసంవర్ధక,డి ఆర్ డి ఏ శాఖలు కొత్తగా ఎంపిక చేయబడిన గ్రామాలకు వార్షిక కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 577 గ్రామ పంచాయతీలను కలుపుకొని 210 ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్ క్లస్టర్లను ఏర్పాటు చేశారు, రైతు సేవా కేంద్రాలను క్లస్టర్ ప్రధాన పరిగణనలోకి తీసుకోవడం జరిగిందన్నారు. డిఆర్డీఏ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి, జిల్లా పశుసంవర్ధక, ఇతర సంబంధిత అధికారులు స్వయం సహాయక సంఘాల ద్వారా సమిష్టి బయో ఇన్‌పుట్ తయారీతో పాటు రబీలో ఎన్ ఎఫ్ పద్ధతులను పాటించేలా, 2025-2026 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి రైతులు , భూమిలేని వ్యవసాయ కార్మిక కుటుంబాలతో స్వయం సహాయక బృందాల సమావేశాలు నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం చేపట్టడానికి ఆసక్తి ఉన్న రైతుల నమోదు, ఎన్ ఎఫ్ మోడ్‌లోకి మారడానికి ఇష్టపడే వారి కోసం ఎన్ ఎఫ్ ప్రణాళికలను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నగరాన్ని హరిత అనంతగా మార్చడమే లక్ష్యం

### అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్




**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** నగరాన్ని హరిత అనంతగా మార్చడమే లక్ష్యమని అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీ నందు మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, టిడిపి నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మొక్కలు నాటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అనంతపురం నగరాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. గత 15 సంవత్సరాలుగా శ్రీనగర్ కాలనీలోని 80 ఫీట్ రోడ్డు నిర్మాణం లేక ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ రోడ్డు సమస్యను పరిష్కరించామన్నారు. రానున్న రోజుల్లో నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, బల్లా పల్లవి, సరళ, టిడిపి నాయకులు గోళ్ళ సుధాకర్ నాయుడు, నెట్టెం బాలకృష్ణ, ఈడీగ నాగభూషణం, ముస్తాక్, జయరాం నాయక్ మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com